## కాంగ్రెస్ పార్టీ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలే..



నర్సింహులపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ పాత రోజులు, చిమ్మచీకట్లు, కష్టాలు తప్పవు. 10 హెచ్‌పీ మోటర్ ద్వారా గంటలో ఎకరం నీరు పారించవచ్చని రేవంత్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. తెలంగాణ వచ్చినాక బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మార్చారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నారు. రైతులు ఎప్పుడు పొలం దగ్గరకు వెళ్లిన మోటర్ వేసినా నీరు పారించుకోవచ్చు. రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తూ అన్నదాతకు అండగా నిలిచారు. ఒక వేళ పొరపాటున కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు మేలు జరుగుతుంది.

*–బానోత్ వీరన్న, రైతు, బీమ్లాతండా*

## భూములను దోచుకొనేందుకే కాంగ్రెసోళ్ల కుట్ర



డోర్నకల్: సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో ఎంతో మేలు జరుగుతున్నది. దాన్ని తీసేస్తామని కాంగ్రెసోళ్లు చెబుతున్నరు. రైతుల భూములు దోచుకునేందుకే వారు కుట్ర పన్నుతున్నరు. పటేల్, పట్వారీ వ్యవస్థ తెస్తే రైతులు అరిగోస పడతారు. రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీని తరిమి కొడితేనే రాష్ట్రం బాగుపడుతుంది. మళ్లీ పాత పాటే అంటే మేం ఒప్పుకోం. తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి అరగంటలోనే మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేసింది. మూడు ఎకారాల భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇచ్చింది. రైతు బంధు రెండు విడుతలు వస్తున్నది. పెట్టుబడి సాయంతో ఎరువులు కొని వ్యవసాయం చేస్తున్నా. రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారింది. రైతు పక్షపాతి కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తది.

*–భూక్యా శ్రీను, రైతు, హూన్య తండా*



- అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న నియోజకవర్గం
- తొమ్మిదిన్నరేళ్లలో శరవేగంగా అభివృద్ధి పనులు
- రూ.2500 కోట్లతో 500 కిలోమీటర్ల తారురోడ్డు..
- రూ. 290 కోట్ల వ్యయంతో 35 కిలోమీటర్ల సీసీ రోడ్డు..
- రూ.64కోట్లతో వాగులపై 24 చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తి

# ప్రగతిపథంలో డోర్నకల్



మాధిరిపురంలో గుట్టపై మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్



పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు



తండాలకు ఏర్పాటు చేసిన తారు రోడ్డు

నర్సింహులపేట, నవంబర్ 20: అభివృద్ధికి కేరాఫ్ డోర్నకల్ నియోజకవర్గం.. అన్ని మండల కేంద్రాలతోపాటు మున్సిపాలిటీ కేంద్రాలు, గ్రామాలు, తండాల్లో ఊహించని అభివృద్ధి జరిగింది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. దశాబ్దాలపాటు కలగా ఉన్న తారు రోడ్ల నిర్మాణాల పనులు పూర్తి చేశారు. సాగునీటి ఇబ్బందులను శాశ్వతంగా దూరం చేసేందుకు ఉపకాల్వలు నిర్మించారు. దీంతో మొదటి, రెండో ఫేస్ కాల్వలతో చెరువులు, కుంటలు, వాగులు నిండిపోయాయి. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్‌కు వెళ్లేందుకు ప్రతి మండల కేంద్రం నుంచి డబుల్‌రోడ్లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రమైన మరిపెడ పట్ట ణం సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ప్రగతి పనులు పరుగులు పెడుతున్నాయి. రూ.20 కోట్లతో సుస్థిరమైన ప్రగతి జరుగుతున్నది.

***రెండు మున్సిపాలిటీల్లో మరింత అభివృద్ధి***

ఎమ్మెల్యే తోడ్పాటుతో డోర్నకల్, మరిపెడ మేజర్ గ్రామ పంచాయతీలను మున్సిపల్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో రూ.3కోట్లతో మోడల్ మార్కెట్, రూ.3.2 కోట వ్యయంతో ఆడిటోరియం, రూ. 2.65కోట్లతో సెంట్రల్ లైటింగ్, రూ.కోటి నిధులతో సమీకృత మార్కెట్, రూ.2 కోట్లతో నూతన వైకుంఠధామం, రూ.కోటితో అంతర్గత రోడ్లు, రూ.7 కోట్లతో సైడ్ డ్రైనేజీలు, రూ.3కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం నిర్మించారు. దీంతో ఉమ్మడి జిల్లాకు తలమానికంగా మారి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా మారింది. చిరువ్యాపారుల కోసం నిర్మించిన సమీకృత వెజ్ మార్కెట్‌తో వినియోగదారులు, వ్యాపారులకు ఊరట కలిగిస్తున్నది. పట్టణ కేంద్రంలో ఇంటర్ కళాశాల, డిగ్రీ కళాశాల, జ్యోతీరావు పూలే తదితర గురుకుల పాఠశాలలతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతున్నది. ఇక గ్రామాల్లో ఆర్అండ్‌బీ రోడ్లకు తోడుగా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంలో పల్లెల్లో మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడింది. మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు.

***రెండు ఆనకట్టలు, 24 చెక్‌డ్యాంలు ..***

నర్సింహులపేట మండలం మీదుగా చిన్నగూడురు, మరిపెడ నుంచి ఆకేరువాగు ప్రవహిస్తున్నది. దంతాలపల్లి మండలంలో పాలేరు, డోర్నకల్ మండలంలో మున్నేరు వాగులు ఉన్నాయి. వీటి పై చెక్‌డ్యాంలు నిర్మించడంతో సాగునీరు పుష్కలంగా లభిస్తున్నది. ఆకేరు వాగుపై కొమ్ములవంచ, ఉగ్గపల్లిలో 2 అనకట్టలు ఉండగా, రూ.28 కోట్లతో మరో 10 చెక్‌డ్యాంలు ని ర్మించారు. పాలేరు వాగు పై పెద్దముప్పారం శివారులో అనకట్ట ఉండగా, రూ. 25 కోట్లతో మరో 10 చెక్‌డ్యాంలు ఏర్పా టు చేశారు. మున్నేరు వాగుపై రూ.11 కోట్లతో 4 చెక్‌డ్యాంలు నిర్మించారు. దీంతో వాగులకు రెండు వైపులా 10వేల ఎకరాల వరకు సాగు నీరు అందుతున్నది.

**తండాలకు తారురోడ్లు**

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాలకు తారు రోడ్లు ఏర్పాటు చేశారు. రూ.2500కోట్లతో సుమారు 500 కిలోమీటర్ల వరకు తారురోడ్డు వేశారు. వీటితో పాటు రూ.290కోట్లతో 35 కిలోమీటర్లకు అంతర్గత, సీసీ రోడ్లు నిర్మించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తారు, సీసీ రోడ్లు దర్శనమిస్తున్నాయి. ఇంకా మిగిలిన తండాలు, గ్రామాల నుంచి మండల కేంద్రాలకు అవసరాన్ని బట్టి రహదారులు ఏర్పాటు చేస్తున్నారు.

***రూ.6 కోట్లతో దేవాలయాల అభివృద్ధి***

కురవి వీరభద్రస్వామి, నర్సింహులపేట వేంకటేశ్వరస్వామి ఆలయాలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెం డు దేవాలయాల అభివృద్ధి కోసం రూ.6 కోట్లు కేటాయించింది. వీరభద్రస్వామి ఆలయం కోసం రూ. 5కోట్లు, వేంకటేశ్వరస్వామి దేవస్థానం కోసం రూ.కోటి కేటాయించారు. దీంతో పనులు చకచకా జరుగుతున్నాయి.

***రైతులకు రైతుబంధు, బీమా..***

నియోజకవర్గ వ్యాప్తంగా 73,423 మంది రైతులకు రైతుబంధు ద్వారా రెండు పంటలకు కలిపి రూ. 165,21,53,768 వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. సాగుకు ఇబ్బందులు లేకుండా ఆర్థిక సాయం అందిస్తున్నారు. దురదృష్టవశాత్తు మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.5లక్షల బీమా అందిస్తున్నది. నియోజకవర్గంలో 1,156 మంది రైతులు మృతి చెందగా, వారి కుటుంబాలకు రూ. 57,80,00,000 అందజేసింది.


**Form C-1**
**PUBLICATION**

As per the Judjemnt Dated 25 th September 2018 of Hon'ble Supreme Court in W.P (civil)no.536/2011 (Public intrest foundation&ors VS Union of India & Anr

Name and Adress of Candidate : **DHARAMSOTH REDYA NAIK**
**H.No.2-251/B, MANCHYA THANDA, UGGAMPALLY VILLAGE, CHINNAGUDUR MANDAL, MAHABUBABAD DISTRICT, TELANGANA STATE - 506315**

Name of the Political Party : **Bharat Rashtra Samithi**

Name of the Election : **Genral Election to TSLA -2023**

Name of The Constituency : **101 DORNAKAL(ST).**

I **DHARAMSOTH REDYA NAIK**, a Candidate for the above mentioned election declare for public information the fallowing details about my criminal antecedents.

| Sl. No. | Pending Criminal Cases | | | Details about cases of conviction for Criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of The Court | Case no and Status of Case | Sections (S) of Acts Concerned and Brief description of offence(S) | Name of Court & Date(S) of order(S) | Description of offence(s) Punishment imposed |
| 1 | NIL | NIL | NIL | 2nd MM Court (Railway), Secunderabad | 174 "A" OF Railway Act and Obstruction running Trains. Penalty Rs.2000/- |
| 2 | NIL | NIL | NIL | NIL | NIL |

In the case of election to council of state or election to legislative Council MLA's, mention the election concerned in place of Name of constituency.

**DHARAMSOTH REDYA NAIK.**
DORNAKAL(ST), 101 Candidate.

Sd/-
**K. KESAVA RAO**
Advocate, Mahabubabad.